



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 11-05-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 199 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# వలసల నివారణకు ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలి

## జలవనరుల శాఖపై సీఎం జగన్ సమీక్ష..



అమరావతి : జలవనరుల శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి మంగళవారం సమీక్ష చేపట్టారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు ప్రగతిని సీఎం జగన్ సమీక్షించారు. ఈ సందర్భంగా.. అధికారులు వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను సీఎం జగన్‌కు నివేదించారు.

పోలవరంపై పోలవరం దిగువ కాఫర్ డ్యాం పనులు జులై 31 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ దిశగా పనులు సాగుతున్నాయని సీఎం జగన్‌కు వివరించారు అధికారులు. ఇప్పటికే 68 శాతం పనులు పూర్తయ్యాయి. దిగువ కాఫర్ డ్యాంలో కోతకు గురైన ప్రాంతాన్ని ఇసుకతో నింపేందుకు అన్నిరకాల ప్రయత్నాలు మొదలయ్యాయి. దీనికోసం 76 శాతం జియో బ్యాగులతో ఇప్పటికే నింపామన్న అధికారులు.

దెబ్బతిన్న డయాఫ్రం వాల్ నిర్మాణ డిజైన్లపై ఇన్వెస్టిగేషన్ పూర్తయ్యిందని, ఈనెలాఖరు నాటికి డిజైన్లపై స్పష్టత వస్తుందని తెలిపారు. పోలవరం నిర్మాణానికి సంబంధించి ఇంకా రీయంబర్స్ చేయాల్సిన డబ్బు రూ. 2,559.37 కోట్లు. వీలైనంత త్వరగా డబ్బును తెప్పించుకునే ప్రయత్నాలు చేయాలన్న సీఎం. పీపీఏ అనుమతి ఇచ్చిన తర్వాతనే ప్రతి పనీ జరుగుతుందని తెలిపారు. పనులు వేగంగా పూర్తిచేయాలన్న దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా తన డబ్బు ఖర్చు చేస్తోంది. చేసిన పనులకు సంబంధించి బిల్లులు వెంటనే రీయంబర్స్ జరిగేలా చూడాలని సీఎం జగన్ అధికారులతో చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వ

తరువాయి 2లో..

# భువనేశ్వర్ టీటీడీ శ్రీవారి ఆలయం ప్రారంభోత్సవానికి సీఎం జగన్ కు ఆహ్వానం


## ఆహ్వాన పత్రిక ను సీఎం జగన్ కు అందజేసిన టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్): సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి ఒడిశాలోని భువనేశ్వర్‌లో కొత్తగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి. ఈ నెల 21నుంచి విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభం, 26న విగ్రహ ప్రతిష్ఠ మహా సంప్రోక్షణ, ఆవాహన ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు, ఆహ్వానపత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేసిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, పాల్గొన్న టీటీడీ డిప్యూటీ ఈవో గుణభూషణ రెడ్డి, ఏఈవో దొరస్వామి.

# దిశ మార్చుకున్న 'అసని'

## తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: హోంమంత్రి




అమరావతి (విజయభాను న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను 'అసని' దిశ మార్చుకుంది. ఉత్తర కోస్తా- ఒడిశా మధ్యలో తీరం దాటుతుందనుకున్న తుపాను.. కృష్ణా జిల్లా మచిలీపట్నంవైపు దూసుకొస్తోంది. రేపు సాయంత్రలోపు మచిలీపట్నానికి సమీపంలో తీరం దాటే సూచనలు ఉన్నట్లు వాతావరణశాఖ (ఐఎండీ) అంచనా వేస్తోంది. మచిలీపట్నం వద్ద తీరాన్ని తాకి మళ్లీ విశాఖ వద్ద సముద్రంలోకి ప్రవేశించే అవకాశముందని ఐఎండీ భావిస్తోంది. తుపాను ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. మరోవైపు 'అసని' తీవ్ర తుపాను కారణంగా ఇప్పటికే పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. విశాఖ నుంచి అన్ని ఇండిగో విమానాలను ముందు జాగ్రత్త చర్యగా రద్దు చేశారు. మొత్తం 23 సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. ఎయిర్ ఏషియాకు చెందిన దిల్లీ- విశాఖ, బెంగళూరు- విశాఖ విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఆ విమానయాన సంస్థ ప్రకటించింది. ఎయిర్ ఇండియాకు చెందిన ముంబయి- రాయపూర్- విశాఖ, దిల్లీ- విశాఖ విమానాలు రద్దయ్యాయి. తుపాను నేపథ్యంలో తీవ్ర గాలుల వల్ల ముందు జాగ్రత్త చర్యగా

తరువాయి 2లో..

# మాజీ మంత్రి నారాయణ అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఏ కేసులో ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పకపోవడం అప్రజాస్వామిక పాలనకు నిదర్శనం
- జగన్ రెడ్డి తన అసమర్థ పాలన నుంచి దృష్టి మరల్చేందుకే ఈ అక్రమ అరెస్ట్
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (విజయభాను న్యూస్): మాజీ మంత్రి, నారాయణ విద్యాసంస్థల అధినేత పి.నారాయణను జగన్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఏ కేసులో, ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో కూడా పోలీసులు చెప్పకపోవడం జగన్ రెడ్డి అప్రజాస్వామిక పాలనకు నిదర్శనం. మూడేళ్ల పాలనలో కక్షసాధింపు చర్యలకే ప్రాధాన్యత ఇచ్చి.. టీడీపీ నేతలను అక్రమ అరెస్ట్ లు, అక్రమ నిర్బంధాలకు పాల్పడ్డారు. జగన్ రెడ్డి అవినీతిని, విధ్వంస పాలనను ప్రశ్నించిన

తరువాయి 2లో..

# తుపాను విషయంలో అప్రమత్తంగా ఉండండి

- బాధితులుగా ఎవరూ ఉండకూడదు - ముందస్తు జాగ్రత్తలన్నీ తీసుకోండి
- ప్రభావిత ప్రాంతాలవారిని సురక్షిత కేంద్రాలకు తరలించండి
- విశాఖ కలెక్టర్ కు ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని ఆదేశాలు



విశాఖపట్నం/అమరావతి(విజయభాను న్యూస్): అసాని తుపాను విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని కలెక్టర్ ఎ.మల్లికార్జునరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఉత్తరాంధ్రపై తుపాను ప్రభావం ఎక్కువగా ఉండటం, వర్షాలు జోరందుకున్న నేపథ్యంలో ఆమె మంగళవారం కలెక్టర్ తో మాట్లాడారు. అసాని తుపాను బాధితులుగా జిల్లాలో ఒక్కరు కూడా ఉండటానికి వీల్లేదని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. పునరావాస

తరువాయి 2లో..







## చెత్త వాహనం వద్దే వ్యర్థాలు వేరు చేయడంపై

# కమిషనర్ ఆగ్రహం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : చెత్త తరలించే వాహనం వద్దే హాస్పిటల్ వ్యర్థాలను వేరు చేయడంపై జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పట్టణ ప్రజారోగ్యపు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-4, 38వ వార్డు పరిధిలోని బుక్కావీది, కెజిహేచ్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ సోమవారం "స్పందన"లో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా బుక్కావీధిలోని త్రాగునీరును పరిశీలించారు. త్రాగునీరును ల్యాబ్ పరీక్షలు జరుపగా త్రాగు నీరు ఎటువంటి కలుషితం అవలేదని, బుక్కావీధి పరిసర ప్రాంతాలలో త్రాగు నీటి పైపు లైన్లు మరమ్మత్తులు చేయుచున్నందున మొదటి 10 నిమిషాలు త్రాగు నీరు బురదగా వస్తుందని అందువలన 10 నిమిషాలు పాటు నీరు త్రాగటానికి పట్టుకోకుండా వదిలివేయాలని, ప్రజలకు తెలియజేయమని కార్యదర్శులకు తెలిపారు. ఆ 10 నిమిషాలు అదనంగా నీరు సరఫరా చేయాలని సహాయక ఇంజినీరు వాసుదేవ ను ఆదేశించారు. అనంతరం కెజిహెచ్ డౌన్ లో ఉన్న మెడికవర్ ఉమెన్స్ చైల్డ్ ఆసుపత్రి వద్ద చెత్త తరలించే వాహనాన్ని పరిశీలించారు. పారిశుధ్య కార్యక్రమాలు హాస్పిటల్ లోని వ్యర్థాలను బండివద్దే వేరు చేయడం గమనించి, ఇక్కడే ఎందుకు వేరు చేస్తున్నారు, దాని వలన సమయం వృధా అవుతుందని, హాస్పిటల్ వారు ఇచ్చిన వ్యర్థాలను అలాగే తీసుకొని వెళ్ళాలని ఆదేశిస్తూ, అలా చేస్తుంటే ఎందుకు చర్య తీసుకోలేదని సంబంధిత ప్రధాన వైద్యాధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్, మేస్త్రి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త తరలించే వాహనం యొక్క లాగ్ బుక్, ట్రిప్ షీటు, రోడ్ మ్యాప్ పరిశీలన కొరకు చూపమనగా డ్రైవర్ వద్ద లేవని చెప్పగా, సంబంధిత మెకానికల్ సహాయక ఇంజినీరు శ్రీనివాసరావు ను కూడా ప్రశ్నించగా సరైన సమాధానం తెలపక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సహాయక ఇంజినీరును సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

అనంతరం, జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సెల్లార్ లో ఉన్న మొక్కలను పరిశీలించి ఇంకా పచ్చదనం పెంపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ బివి రమణ, పర్యవేక్షక ఇంజినీరు కెవిఎన్ రవి, ఎ.ఇ.(మెకానికల్), శానిటరీ సూపర్వైజర్, శానిటరి ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ ఒడ్డు పోలమ్మ అమ్మవారికీ కెకె రాజు ప్రత్యేక పూజలు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు నక్కవాని పాలెం శ్రీ శ్రీ శ్రీ ఒడ్డు పోలమ్మ అమ్మవారు నవ దినోత్సవంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 24వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి శవ్, మాజీ కార్పొరేటర్ జి.వి.రమణి రెడ్డి, గుడ్ల భాస్కర్ రెడ్డి,సీతా కుమారి,ఆలయ కమిటీ సభ్యులు,పెద్దలు,24వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు

### - ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ తో శ్రీ కరకచెట్టు పోలమాంబ పాలక మండలి సభ్యులు భేటీ



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): శ్రీ శ్రీ శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్, పాలక మండలి సభ్యులు శివాజీ పాలెం నివాసంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్ర ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ శంకర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు గేదెల నాగరాజు, నీలా రెడ్డి, ఆంధ్ర యూనివర్సిటీ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ బాబు, నైటమ్మ, కృష్ణ మోహన్, రమాదేవి ,నాగమణి, పండరీ బాయి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ లలో భద్రత పెంచాలి

### - భద్రత, రక్షణ కొరకు బ్యాంక్ సిబ్బందికి అవగాహన సదస్సులు



అనకాపల్లి జిల్లా ( విజయభాను న్యూస్) : జిల్లా ఎస్పి గౌతమి శాలి (ఐపీఎస్) ఆదేశాల మేరకు ఈ మధ్య జరిగిన కశింకోట మండలం, నరసింగబిల్లి ఏపీజీవీబీ బ్యాంక్ దోపిడి జరిగిన సందర్భంగా బ్యాంకుల భద్రత లోపాలు కొట్టొచ్చినట్లు కనబడింది.. ముఖ్యంగా చిన్న బ్యాంక్‌లలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఎస్పీ అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంక్ లను స్థానిక పోలీస్ అధికారులు సందర్శించి, భద్రత మరియు రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత మేనేజర్ లకు, ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్నారు.

అత్యవసర సమయంలో బ్యాంక్ ల పనివేళల్లో మరియు మూసి ఉన్న సమయంలో అలారం/సైరన్ పనిచేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, సిసిటివి కెమెరాలు బ్యాంకులో మరియు వెలుపుల ఎక్కువ ప్రదేశాలు వీక్షించే విధంగా కెమెరాలు విస్తృతంగా ఏర్పాటు చేసుకోవలని, సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసుకోవడం, గార్డుకు ఇతర విధులు చెప్పకుండా రక్షణ చర్యలు తీసుకోవడంలో అలర్ట్ గా ఉండాలన్నారు. బ్యాంకు చుట్టూ వెలుతురు ప్రసరించేలా గా లైట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో బ్యాంక్ సిబ్బంది రక్షణ చర్యలు తీసుకోవడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు.

బ్యాంకులకు నగదు వచ్చేది, బైటకు వెళ్లే

సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మనిషి గుర్తు పట్టలేని విధంగా బట్టలు ధరించడం, హెల్మెట్, మాస్కు ధరించి, బ్యాంక్ లోనికి అటువంటి వారిని ప్రవేశించినీయ కూడదు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే అధికారులు సిబ్బంది సమయస్పూర్తితో సెక్యూరిటీ అలారం/సైరన్ మోగించి, స్థానిక పోలీస్ లకు అప్రమత్తం చేయాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

# వలసల నివారణకు ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలి

అధికారులతో జరిగే సమావేశంలో రీయంబర్స్ అంశాన్ని ప్రస్తావించాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు.

నెల్లూరు, సంగం బ్యారేజీ పనుల పురోగతి

నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు సకాలంలో ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అధికారులు సీఎం జగన్‌కు తెలియజేశారు. అవుకు టన్నెల్ పనులపైనా సమీక్ష జరగగా.. పనులు చురుగ్గా సాగుతున్నాయని, ఆగస్టు నాటికి పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టు పనుల ప్రగతిని వివరించిన అధికారులు

2014-19 మధ్య గత ప్రభుత్వ హయాంలో టన్నెల్-1 కు సంబంధించి కేవలం 4.33 కిలోమీటర్లు మాత్రమే పనులు జరిగాయి. అంటే రోజుకు కేవలం 2.14 మీటర్ల పనిమాత్రమే గత ప్రభుత్వ హయాంలో సాగింది. 2019-2022 వరకు కేవలం మూడేళ్ల కాలంలోనే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన పని 2.8 కిలోమీటర్లు. అంటే రోజుకు 4.12 మీటర్ల మేరకు టన్నెల్ పనులు జరిగాయి. టన్నెల్ -2 కు సంబంధించి 2014-2019 మధ్యలో రోజుకు 1.31 మీటర్ల పని జరగ్గా.. ఈ ప్రభుత్వ హయాంలో 2019-22 మధ్య కాలంలో రోజుకు 2.46 మీటర్లు పని జరిగింది. ప్రస్తుతం వెలిగొండలో నెలకు 500 మీటర్లపైన పని జరుగుతోంది. సెప్టెంబరులో టన్నెల్ 1 ద్వారా నీటి విడుదలకు అధికారుల ధీమా. టన్నెల్-1 ద్వారా నీటిని పంపిస్తున్న సందర్భంలోనే టన్నెల్ 2 లోనూ కొనసాగనున్న పనులు. జూన్, 2023 నాటికి టన్నెల్ -2 పనులు పూర్తి. ఈలోగా పునరావాస కార్యక్రమాలను పూర్తిచేయాలని సీఎం జగన్.. అధికారులను ఆదేశించారు.

ఉత్తరాంధ్రా సాగునీటి ప్రాజెక్టులపైనా సమీక్ష

వంశధార నిర్వాసితుల కోసం అదనపు ఎక్స్ గ్రేషియా పైన సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. దాదాపు రూ.226.71 కోట్ల రూపాయలను దీనికోసం వెచ్చిస్తోంది ప్రభుత్వం. నిర్వాసితులకు ఇచ్చిన హామీ మేరకు ఈ చెల్లింపులు చేస్తున్నామని సీఎం జగన్.. వెల్లడించారు. నిధులు మంజూరుచేస్తూ మార్చిలోనే దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయన్న అధికారులు. గొట్టా బ్యారేజీ వద్ద లిఫ్ట్ పెట్టి.. దానిద్వారా హీరమండలం రిజర్వాయర్ నింపే ప్రతిపాదనకు సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్. దీనిపై పూర్తిస్థాయి కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం.

# దిశ మార్చుకున్న 'అసని'

తమ సర్వీసులను రద్దు చేసినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.

తెలంగాణలోనూ వర్షాలు..

తుపాను ప్రభావం తెలంగాణపైనా పడే అవకాశముంది. రాగల మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గంటకు 30 నుంచి 40కి.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షం అక్కడక్కడ పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: హోంమంత్రి

తుపాను దృష్ట్యా తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంశాఖ మంత్రి తానేటి వనిత సూచించారు. విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్‌తో మాట్లాడిన హోం మంత్రి.. ప్రస్తుత పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుపాను దృష్ట్యా అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని సూచించారు. తీర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మాజీ మంత్రి నారాయణ అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

వారిపై వేల సంఖ్యలో అక్రమ కేసులు నమోదు చేశారు. ప్రజలు అధికారం కట్టబెట్టింది అభివృద్ధి చేయడానికి కానీ.. ప్రతిపక్ష పార్టీల నేతలపై కక్షసాధింపు చర్యల కోసం కాదు. ఎలాంటి నోటీసులు లేకుండా మాజీ మంత్రి పట్ల ఇష్టానుసారంగా వ్యవహరించారు. రోజురోజుకూ జగన్ రెడ్డి పట్ల పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో పదో తరగతి ప్రశ్నాపత్నాల లీకేజీ ఎక్కడా జరగలేదని స్వయంగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఓ వైపు చెబుతుంటే.. మరోవైపు ఇదే వ్యవహారంలో నారాయణను ఏవిధంగా అరెస్ట్ చేస్తారు? రాజకీయ కుట్రలో భాగంగానే నారాయణను అరెస్ట్ చేశారు. పరీక్షల నిర్వహణలో విఫలమై ఆ నెపాన్ని నారాయణపై నెట్టారు. అక్రమ అరెస్ట్ ల పట్ల భవిష్యత్ లో మూల్యం చెల్లించుకోక తప్పదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# తుపాను విషయంలో అప్రమత్తంగా ఉండండి

కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు చేపట్టాలన్నారు. విద్యుత్ కోత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కరెంటు స్తంభాలు, చెట్లు.. ఇలా వేటికి నష్టం వాటిల్లినా వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జనజీవనానికి విఘాతం కలగకుండా చూడాలన్నారు. డ్రెయినేజి వల్ల నష్టం జరగకుండా చూడాలన్నారు. రెస్క్యూ టీంల ను సిద్ధం చేసుకుని ఉంచుకోవాలన్నారు. తీర ప్రాంత వాసులను అప్రతమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాల వద్ద వసతి, భోజన సమస్యలు రాకుండా చూడాలని చెప్పారు.

## ఆసని తుఫాన్ దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం ( విజయభాను న్యూస్) : ఆసని తుఫాన్ దృష్ట్యా జిల్లాలో అధికారులు, సిబ్బందికి సెలవులను రద్దు చేయడం జరిగిందని, అధికారులందరూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, పోలీసు మరియు మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ నందు జి.వి.ఎం.సి, అగ్నిమాపక, పంచాయితీరాజ్, రెవెన్యూ, పోలీసు, రోడ్లు భవనాలు, ఇరిగేషన్ మరియు అటవీశాఖ లకు సంబందించిన సిబ్బందితో షిఫ్టు డ్యూటీలు వేయడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ కి ఫోన్ కాల్ వచ్చినవెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఆసని తుఫాన్ తీవ్రత వల్ల విద్యుత్తు స్థంభాలు, హోర్డింగులు, బేనర్లు,ల పాతభవనాలు, చెట్లు తదితరాలు నేలకూలితే వెంటనే స్పందించి క్లియర్ చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల స్థాయిలో వర్షపు నీరు నిల్వలేకుండా ఉండేందుకు మోటార్లను రెడి చేసుకోవాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. జి.వి.ఎం.సి, అగ్నిమాపక, పంచాయితీరాజ్, రెవెన్యూ, పోలీసు, రోడ్లు భవనాలు, ఇరిగేషన్ మరియు అటవీశాఖ అధికారులు అప్రమత్తంతో ఉండాలని కలెక్టర్ అన్నారు. మండల స్థాయిలో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, త్రాగునీరు, శానిటేషన్లలో పొరపాట్లు జరిగితే సంబందిత ఎం.పి.డి.ఓలపై చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న 2,3 రోజులలో తుఫాన్ దృష్ట్యా మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. మత్స్యకారులు చేపలు వేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. సందర్శకులు సముద్రంలోకి వెళ్లకుండా సముద్ర తీర వెంబడి పోలీసు పికెటింగ్ మరియు గజఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు.

# అలివిరి ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టండి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం రాంకీ ఎస్.ఇ.జెడ్ అలివిరి ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సి ఐ టి యుజిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ యాజమాన్యం ప్రమాద విషయం గోప్యంగా ఉంచడం దుర్మార్గమన్నారు. కనీసం రియాక్టర్ లకు ఎర్త్ ఇవ్వకపోవడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం అగ్నిమాపక శాఖ మంటలు అదుపు చేయడానికి అవకాశం లేకుండా నిర్మాణం చేశారని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ విచారణలో తేలిన అంశాలతోపాటు యాజమాన్యం నిర్లక్ష్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలపై లోతుగా సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో జరిగిన ప్రమాదం 6 గంటల సమయం అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేయడానికి కృషి చేయవలసి వచ్చిందని అన్నారు. కనీసం పరిశ్రమల లో ఫ్రాం గాని ఆక్సిజన్ పి పి వి దుస్తులు, లేకపోవడం విచారకర మన్నారు. పూర్తిగా యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు .ఈ పరిశ్రమపై డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు గని శెట్టితెలిపారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే . అప్పలరాజు. కె.రమణ. పీ. శేషు . జీ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం మూడేళ్ళ పాలన లో

# పేద ప్రజలకు ఎంతో మేలు జరిగింది

### - ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక (విజయభాను ): గడప గడప కు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బుధవారం నుంచి గాజువాక నియోజకవర్గ పరిధిలోని 64వ వార్డులో కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా మంగళవారం వెంకన్న పాలెంగ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం 3ఏళ్ల లో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని గడప గడపకు వెళ్లి ప్రతి ఇంటికి వెళ్లి పేదవాడికి మన ప్రభుత్వం చేసిన సంక్షేమం కోసం వివరించి మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలపాలని అని అన్నారు. కొందరు దుష్ట రాజకీయ నాయకులు వైసీపీ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి ప్రచారాలు తిప్పి కొట్టాలని, వచ్చే ఎన్నికల్లో వాళ్ళకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా,ప్రతి పక్ష పార్టీలు అన్ని కలిసి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వస్తుందని, ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్లకి ఎన్నికల్లో ఓట్లు అనే ఆయుధం తో ప్రతీ పక్ష పార్టీలకు బాదుడే బాదుడే అని అన్నారు. రేపటి నుంచి జరిగే గడప గడపకు కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 64వ వార్డు ఇంచార్జ్ దర్మాల శ్రీను, మారుడి పూడి పరదేసి, రాజాన వెంకట రావు,సంపంగి ఈశ్వర రావు,రోజా రాణి, మద్దాల అప్పారావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాలిల, గౌడుల సమస్యల పరిష్కారం చేసేంత వరకు ఉద్యమం ఆగదు

## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

## పిఓ కు వినతి పత్రం ఇస్తున్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అల్లూరిజిల్లా. (విజయభాను)పాడేరు :అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో ఉన్న ఆదివాసీ మాలిలు,గౌడుల ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలగించడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో భారీ వర్షానికి కూడా లెక్క చేయకుండా మాలిలు, గౌడుల సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళి కలెక్టరు కార్యాలయంలో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీ మాలిలు,గౌడుల తెగలను తొలగించడం చాలా దుర్మార్గమని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఆరు నెలల క్రితం వాల్మీకి,భగత, కొండదొర తెగలను తొలగించడం నేడు మాలి,గౌడు తెగలను ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది కేవలం గిరిజన ఉప తెగల మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలగించి నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వానికి చలనం లేదని గిరిజన ఉప కులాలకు చిచ్చు పెట్టే కార్యక్రమం రాష్ట్ర వైసిపి ప్రభుత్వం చేస్తుందని ప్రభుత్వ వెబ్ సైట్ లో తొలగించడం వల్ల ప్రభుత్వ పథకాలో అనార్హలుగా ఉండే పరిస్తితి ఉండాలని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రభుత్వ వెబ్ సైట్ లో చేర్పించాలని లేదంటే భారీ ఉద్యమం తప్పదని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అంతకు ముందు కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా అనంతరం డిఆర్ఓ కు వినతి పత్రం అందించిన అనంతరం ఐటీడీఏ పీవో కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు,బాకురు సర్పంచ్ బాకురు వెంకట రమణ రాజు,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అండిభ సర్పంచ్ తమర్లా సత్యనారయణ,అరకు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పలాసి శశి భూషణ్ నాయుడు, అరకు పార్లమెంట్ ఐటీడీపి అధ్యక్షుడు కూడ వెంకటరావు, దారెల వైస్ ప్రెసిడెంట్ మధు, అరకు నియోజకవర్గ ఐటీడీపి కో కన్వీనర్ శివ సాగర్, టీడిపి సీనియర్ నాయకులు అడికటియ ఈశ్వరరావు,చెట్టి క్షేత్రాపాలుడు, నీలకంఠ పాత్రో, చిరంజీవి, బొలు,మోహన్, బుంగపుట్టు,దొడిపుట్టు, మాలిపూట్టు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైసీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బుజ్జి



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని వేచలం గ్రామానికి చెందిన వేచలపు గంగాధరరావు (బుజ్జి) వైసీపీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులుగా నియమితులైనట్లు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి చిన్నారావు తెలిపారు. ఈ మేరకు తారువ గ్రామంలో ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు క్యాంప్ కార్యాలయములో మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర వైస్సార్సీపీ ఏస్సీ సెల్ జనరల్ సెక్రటరీ, దళిత రత్న అవార్డు గ్రహీత మాటూరి చిన్నారావు ఆధ్వర్యములో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బూడి ముత్యాల నాయుడుకు జిల్లా దళిత నాయకుల అభినం దనలు తెలిపారు. గంగాధర్ రావు మాట్లాడుతూ మండల దళిత సంక్షేమ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా దళిత నాయకులు కె . సాయిసుందరరావు, బొత్స దేముడు, పి.చలం, ఎం.శ్రీనివాసరావు , డాక్టర్ ప్రసాద్ రావు , ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఓఎస్ లో అంతర్జాతీయ మాతృ దినోత్సవం




భీమునిపట్నం(విజయభాను న్యూస్) : పిల్లల సంరక్షణ తీసుకునే బాధ్యత దేశం లోను ఏదైనా ఉందంటే ఎం జి ఓ ఎస్ ఓ ఎస్ మాత్రమే ననీ తల్లిదండ్రులు లేని పిల్లలకు మాతృ ప్రేమను అందజేస్తూ వారి సమగ్రాభివృద్ధికి ఎస్ఓఎస్ చిల్డ్రన్స్లు కృషి చేస్తున్నాయని విశాఖపట్నం ఎస్ ఓ ఎస్ విలేజ్ డైరెక్టర్ కోన రవీంద్ర కుమార్ అన్నారు.అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆయన విశాఖపట్నం ఎస్ ఓ ఎస్ విలేజ్ లో నిర్వహించిన మాతృ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని ఎస్ ఓ ఎస్ విలేజ్ లలో మాతృమూర్తులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తు న్నారని,తల్లితండ్రులు లని పిల్లలకు మాతృ ప్రేమను అందిస్తున్న మదర్స్ ఏడాదికి ఒక రోజు నిర్వహించే మాతృ దినోత్సవం సందర్భంగా మాత్రమే మాతృమూర్తుల పాత్ర పోషించటం లేదని, 365 రోజులు మాతృమూర్తుల పాత్రను నిర్వహిస్తున్నారని చెప్పారు. వారి మాతృ ప్రేమను ఇందులో కొలవలేమని,పిల్లలు మదర్స్ కోసం మాతృ దినోత్సవాన్ని నిర్వహించే సాంప్రదాయం కాకుండా తమ ఎస్ ఓ ఎస్ సంస్థ ద్వారా మాతృమూర్తుల కోసం ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం మే పదవ తేదీన దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న 32 ఎస్ ఓ ఎస్ చిల్డర్న్ విలేజ్ లలోని ఆరు వందలకు పైగా తల్లులు అరవై వేల పైన పిల్లలకు సంబంధించి నిర్వహిస్తున్న ఒక గొప్ప కార్యక్రమమని అన్నారు. నిరాధారులైన తల్లి తండ్రులు లేని పిల్లలకు తామే తల్లి తండ్రులై మాతృ ప్రేమను పంచుతూ వారిని సమగ్రంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో ఎస్ ఓ ఎస్ చిల్డ్రన్స్ విలేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోనే అతి పెద్ద పిల్లల సంరక్షణ సంస్థగా, ఎన్జీవో గా ఎస్ ఓ ఎస్ చిల్డ్రన్స్ విలేజ్ పేరు పొందిందని, దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ముప్పయి వేల మంది పిల్లలకు ఈఎస్ఓఎస్ ల ద్వారా సేవలందిస్తున్నామని ఆయన వెల్లడించారు. దేశంలోని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో శ్రీనగర్ నుండి కొచ్చి వరకు ఇటు భుజ్ నుండి షిల్లోంగ్ వరకు సుమారు 6500 మంది పిల్లలు 440 కుటుంబాల హెూమ్స్ నుండి సంరక్షణ పొందుతున్నారని తెలిపారు. ఎస్ఓఎస్ ఆర్గనైజేషన్ ముఖ్య ఉద్దేశం సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాల, ఎలాంటి ఆధారం లేని కుటుంబాల నుండి వచ్చిన కమ్యూనిటీకి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేలా పౌష్టికాహారం, వారి సమగ్ర అభివృద్ధి కోసం పాటు పడతమని వెల్లడించారు.అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టులలో ఎంతో ప్రేమతో, ఆనందోత్సాహాల మధ్య మాతృ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా విశాఖ పట్నం ఎస్ఓఎస్ లోని పిల్లలు వివిధ రకాల కార్యక్రమాల ద్వారా తల్లుల కోసం వివిధ రకాల కార్యక్రమాల ద్వారా వారి ప్రేమను చాటుకునే కార్యక్రమాలు, నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ ఎస్ విశాఖపట్నం చిల్డ్రన్స్ విలేజ్ లో సుమారు 14 ఫ్యామిలీ హెూమ్ లకు చెందిన 15 మంది తల్లుల కోసం పిల్లలు అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా గ్రీటింగ్ కార్డు తయారీ, చేతితో తయారు చేసిన వివిధ రకాల వస్తువులను తల్లులకు బహుమతులుగా అందజేసారు అంతేకాక విభిన్న రీతిలో కేకులు, బొకేలు రూపొందించారు. ఈ కార్యక్రమంలోఎస్ ఓ ఎస్ విలేజ్ పిల్లలతో పాటు, బృందం సభ్యులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

### వేములపూడి కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ కె.భవాని




అనకాపల్లి జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్) నర్సీపట్నం మండలం వేములపూడి లోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 2022 - 2023 సంవత్సరానికి సంబంధించి మిగిలిన సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే భవాని ఒక ప్రకటనలో తెలిపారు. 6, 7, 8 తరగతులకు సంబంధించి మిగిలిన సీట్లు భర్తీ చేస్తున్నామన్నారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏడో తేదీ నుండి 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బడి బయట పిల్లలు ఎస్సీ ,ఎస్టీ ,బిసి మైనారిటీ మరియు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు మాత్రమే అర్హులని గుర్తించాలన్నారు. ఫోన్ 9398172783 మరియు 8977548440 నెంబర్లకు ఫోన్ చేసి సందేహా లుంటే తెలుసుకోవచ్చన్నారు. మరియు https//apkgbv. apcfss.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ వినతి



యానాం (విజయభాను న్యూస్) : నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరూతు మంగళవారం ఉదయం పరిపాలనాధికారి అమన్ శర్మకు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు ఉదయ యాత్రా గార్డెన్ లో గల మల్లాడి స్వగుహం నుండి వందలాది మంది అభి మానులు ర్యాలీగా చింతా వారి వీధి మీదుగా పరిపాలన అధికారి కార్యాలయానికి చేరుకుని అక్కడ కొంతసేపు ఆందోళన చేపట్టారు దీక్షా శిబిరం వద్ద మల్లాడి కృష్ణారావు సమస్యలపై మాట్లాడారు అనంతరం సానిక నాయకులు ఆర్ ఏ ఓ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఆవిష్కరణలతో నవీన ప్రపంచం

సెల్‌ఫోన్లతో సాంకేతిక విప్లవంలో దూసుకువెళ్తూ రిమోట్‌తో నడిచే కార్లను తయారుచేస్తూ అతి చిన్న శస్త్రచికిత్సలను చేసే రోబోలను సృష్టిస్తున్న మనిషి భవిష్యత్తులో మరింతగా కృత్రిమ మేధోసంపత్తి దిశగా అడుగులు వేయడం అనివార్య పరిణామమవుతుంది. అభివృద్ధి దిశలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో దేశ భవిష్యత్తును రూపొందించడంలో నేటి విద్యార్థుల పాత్ర గణనీయమైనది. సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశాన్ని అగ్రగామిగా ఉంచడంలో కీలకమవుతారు. మనిషి ఆలోచనలతో తన వలెనే ఆలోచించే మిషిన్లను తయారుచేస్తున్నాడు.

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, విస్తరణలో కొత్త ఆవిష్కరణలు అతి ముఖ్యమైనవి. ఈ ఆవిష్కరణలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తే మరిన్ని సత్ఫలితాలు సాధించవచ్చు. అనేక రకాల పరిశోధనలు, ప్రభుత్వాలు అవకాశాలను సృష్టించడం, సరైన గుర్తింపును కల్పించడం వల్లనే కృత్రిమ మేధస్సు అభివృద్ధి చెందింది. ప్రస్తుతం మహానగరాలు, నగరాలను దాటి గ్రామీణ ప్రజలు కూడా కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం ఫలితాలను చూస్తున్నారు. ఇదిప్పుడు చిన్న, పెద్ద వ్యత్యాసం లేకుండా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్నది. హొటళ్లలో, రెస్టారెంట్లలో, ట్రాఫిక్ నియంత్రణలో, నిఘా పర్యవేక్షణలో వీటి ఉనికి నానాటికీ పెరిగిపోతున్నది. శాస్త్ర, సాంకేతికతల సహాయంతో ప్రపంచాన్నే గుప్పిట్లోకి తెచ్చిన శాస్త్రవేత్తల ఆవిష్కరణలు ప్రస్తుతం మానవ మేధస్సుకే సవాల్ చేసే స్థాయికి ఎదుగుతున్నాయనడంలో అతిశయోక్తి లేదేమో. సృష్టికి ప్రతిసృష్టి చేస్తూ కాలాన్ని శాసిస్తూ విప్లవాత్మకమైన మార్పులకు కృత్రిమ మేధస్సు దారితీస్తున్నది.

దేశ యువతరం నూతన ఒరవడితో ఎన్నో రకాలైన నూత్న యాప్స్‌ను సృష్టిస్తున్న కాలమిది. ఈ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి దేశ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం దేశ యువత సాంకేతిక విజ్ఞానంలో పదును పెడుతూ దేశంలో పేరుకుపోయిన ఎన్నో సమస్యలకు పరిష్కారమార్గాలను అన్వేషిస్తున్నది. విజయపథంలో సాగుతున్నది. సమస్యలకు నూతన పరిష్కారాలను అన్వేషించగల అసాధారణ సామర్థ్యం మన సొంతం. నూతన పోకడలకు తగ్గట్లుగా ఆలోచనాసరళికి పదును పెడుతూ అసాధ్యం అనిపించేటువంటి నిర్ణయాలను ఎలా తీసుకోవాలనేది మన చేతుల్లోనే ఉంది. ఆలోచనాసరళి మనకు సమస్యలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను, సమస్యలను పరిష్కారం చేసే పద్ధతులను సూచిస్తుంది.

కరోనా కారణంగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న సూక్ష్మ, స్థూల, మధ్యతరగతి పరిశ్రమ వర్గాలకు ఆత్మ నిర్భర్ భారత్ విశ్వాసాన్ని కల్పిస్తుంది. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా అందిస్తున్న రుణాలు మైక్రో, స్మాల్ అండ్ మీడియం పరిశ్రమలకు ఎంతో మేలు చేస్తాయి. ఇలాంటి ప్రోత్సాహకాలతో మరిన్ని పరిశ్రమలు మరింతగా వెలుగులో కి రావడానికి అవకాశం ఉంటుంది. పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళాత్మక రంగాలలో మేధో ఆవిష్కరణలకు మేధో సంపత్తి హక్కులు (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్- ఐపీఆర్) కీలకం. దీనివల్ల తమ సృష్టిపై ఆవిష్కర్తలకు కొన్ని ప్రత్యేక హక్కులుంటాయి. తద్వారా ఆవిష్కర్తలకు వారి పెట్టుబడుల నుంచి సహేతుకమైన రాబడి పొందే అవకాశాలు లభిస్తాయి.

పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళాత్మక రంగాలలో మేధో ఆవిష్కరణలకు మేధో సంపత్తి హక్కులు (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్- ఐపీఆర్) కీలకం. దీనివల్ల తమ సృష్టిపై ఆవిష్కర్తలకు కొన్ని ప్రత్యేక హక్కులుంటాయి. తద్వారా ఆవిష్కర్తలకు వారి పెట్టుబడుల నుంచి సహేతుకమైన రాబడి పొందే అవకాశాలు లభిస్తాయి.

సమాజ ప్రయోజనాల కోసం సృజనాత్మక కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఎంతగానో దోహదపడతాయి. పేటెంట్ హోల్డర్ అనుమతి లేకుండా ఆవిష్కరణను వాణిజ్యపరంగా ఇతరులు కాపీ చేయడం కానీ, దొంగిలించడం కానీ చేయకుండా ఆవిష్కర్తకు హక్కు లభిస్తుంది. పేటెంట్ ఒక శక్తిమంతమైన వ్యాపార సాధనం. కొత్త ఉత్పత్తి లేదా ప్రక్రియపై ప్రత్యేకతను పొందటానికి, బలమైన మార్కెట్ స్థితిని అభివృద్ధి చేయడానికి, లైసెన్సింగ్ ద్వారా అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి ఆవిష్కర్తలను అనుమతిస్తుంది.

## భవిష్యత్తులో పార్టీ విజయానికి కృషి చేయండి

### - మాజీ మంత్రి గంటాను కలిసిన బీసీ సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): విశాఖపట్నంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ని వారి స్వగృహంలో బీసీ సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా గంటా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సురేంద్ర కి బీసీ సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం చాలా సంతోషకరం అని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ విజయానికి మరింత కృషి చేయాలని తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకులు నానాజీ, ఎండ కుర్తి అప్పలరాజు, దొడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్ నిపుణులు గీతం సందర్శన



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ప్రముఖ దుస్తుల పరిశ్రమ బ్రాండిక్స్ మానవ వనరుల విభాగం నిపుణులు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. శ్రీలంకలోని బ్రాండిక్స్ గ్రూప్ కేపబిలిటి మరియు టేలంట్ మేనేజ్‌మెంట్ అధిపతి కుమారగెహెనెగే, బ్రాండిక్స్ భారతీయ విభాగం లెర్నింగ్ అండ్ డవలప్‌మెంట్ విభాగం అధిపతి డాక్టర్ షెహజాది షేక్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అధికారులతో సమావేశం అయ్యారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ సహయ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, డైరక్టర్ ఎ.శ్రీరామ్, అనీల్ కుమార్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్‌లతో మానవవనరుల శిక్షణ, సంయుక్త కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాల కల్పన తదితర అంశాలపై చర్చించారు. కమాండర్ గురుమూర్తి గంగాధరన్ మాట్లాడుతూ ఏటా 150 పైగా బహుళజాతి సంస్థలు, ఐటి కంపెనీలు గీతం లో నియామకాలు చేపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌తో పాటు స్టార్టప్‌ల ఏర్పాటుపై వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ ద్వారా మార్గదర్శకం చేస్తున్నామన్నారు. పరిశ్రమలకు అనువైన విధంగా కోర్సులను రూపొందించడం, పరిశ్రమలలో పనిచేసే ఎగ్జిక్యూటివ్‌లకు మేనేజ్‌మెంట్ డవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్రాండిక్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా పరస్పర సహకారం, సంయుక్త శిక్షణ కార్యక్రమాలు నిర్వహించ వచ్చునని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర మాట్లాడుతూ విద్యార్థులకు అంతర్జాతీయ వాణిజ్యం, పరిశ్రమలలో అమలు చేస్తున్న మేనేజ్‌మెంట్ విధానాలపై అవగాహన కల్పించడానికి బ్రాండిక్స్ వంటి బహుళజాతి సంస్థల సహయం అవసరమని తెలిపారు.

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్ మాట్లాడుతూ రానున్న రోజులలో విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సులను సమాంతరంగా అధ్యయనం చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు విభాగాధిపతులు పాల్గొన్నారు.

## కవి సమయం

### ఓటు రాజ్యాము

దేవుని సంపద మనుష్యుల్లారా...
దప్పికి కరువు దేశం గాదా?
నడిపిన వారికి దయ వుండాలి?
ఎల్తిగ లేక నడపాలండి.
ఎప్పుడు పోవును పేదరికాలు?
తిప్పలు తోను జనులకు బతుకు
కడిగిన కొలది పేదలు హెచ్చు
తప్పవ యీ బతుకులు ప్రజలకు.
ఓటు రాజ్యాము - ధరలకు పెరుగు
ఏమికొందుమా - గుండెకు బెగులు
ఎట్లా... అంటే...?
కాదను కుంటే...?
అట్లా... అయితే..?
పని, పాట్లంతే?
ఐక్య వేదికలు పెడుతున్నా...
చర్చలతోనూ...
కాలయాపనా...
కాలం నడకలు కాలందే...
మాటలు, వరుసలు మాటలవే...
మారేదెప్పుడు మన చోట...
మారేదెప్పుడు పాలన బాట.
జనాలుతో... జగడమాడితే...?
గొప్పకాదురా?
ధరలను బాగ అదుపు చేయరా...
జనాలు మీకు పూజింతురు రా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : నవమి రా.10.50; రేవతి ఉ.8.23; తె.వ.6.15ల

శనివారం 04 -01 -2020

a **మేషం**: ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. b **వృషభం** : ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. c **మిథునం** : చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. d **కర్కాటకం** : ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. e **సింహం** : మొండి బాకా యిలు వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. f **కన్య** : నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అను కూలిస్తాయి. g **తుల** : దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారా లలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. h **వృశ్చికం** : విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. i **ధనుస్సు** : వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. j **మకరం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యో గులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునః ప్రారం భించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. k **కుంభం** : కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు. L **మీనం** : కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కు కుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రది ంపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరి ణామాలు ఎదుర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం.

## ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!

సంకీర్తన



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠ వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

### ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.


పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి



## సరికొత్త కుషాక్ మాంటే కార్లో ఎడిషన్ విడుదల

విశాఖపట్నం : సరికొత్త కుషాక్ మాంటే కార్లో ఎడిషన్ కార్‌తో స్కోడా ఆటో ఇండియా ముందుకు వచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. స్కోడా ఆటో ఇండియా యొక్క సరికొత్త రూపంలో మాంటే కార్లో ఎడిషన్ అంటే స్కోడా యొక్క మోటార్‌స్పోర్ట్ హెరిటేజ్ ర్యాలీ మోంటే కార్లకు ప్రతీక గా తీసుకువచ్చామన్నారు. కుషాక్ అనేది భారతదేశంలో ప్రత్యేక మైన మోంటే కార్లో బ్యాడ్జ్ కోసం రూపొందించిన రెండో ఉత్పత్తి అని నలుపు రంగులో నిగనిగలాడే ఎక్స్‌టీరియర్ అంశాలు, డ్రైవర్ యొక్క వర్చువల్ కాక్‌పిట్‌తో ఎరుపు రంగు లోపలి సరికొ త్త అలంకరణలు కుషాక్ మోంటే కార్లో యొక్క దృఢత్వం, సౌందర్యం చైతన్యాన్ని అండర్‌లైన్ చేస్తాయని చెప్పారు.

## ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



యానాం (విజయభాను న్యూస్) : యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ జన్మదిన వేడుకలను అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు స్థానిక బెజవాడ గార్డెన్ లో గల పార్టీ కార్యాలయం, గోపాల్ నగర్ తన స్వగృహంలో, పలు గ్రామాలలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ లను ఎమ్మెల్యే కట్ చేశారు ఈ సందర్భంగా పలువురు కలిసి దుశ్శాలువ లు పూలబూకిలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాలీసెట్ ఎంట్రన్స్ కు విద్యార్థులకు ఉచిత శిక్షణా తరగతులు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఈనెల 29 న జరగ బోయే పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులకు ఈనెల 10 నుంచి 25 వరకు స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ చెప్పారు . పదవ తరగతి పాసైన లేదా పదవ తరగతి పరీక్ష ఈ ఏడాది రాసిన విద్యార్థులు అందరు అర్హులేననీ అన్నారు. ప్రతీరోజు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం1గంట వరకు క్లాసులు ఉంటాయనీ చెప్పారు. భీమిలీ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటివారు ఈ అవకాశంను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## గృహ నిర్మాణ మహోత్సవం కార్యక్రమం



అల్లూరిసీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభానున్యూస్) నియోజకవర్గం లోని డుంబ్రిగుడ మండలంలో గృహ నిర్మాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలో భాగంగా అదిస్తున్న హృహ ప్రొసీడింగ్ పత్రం అరకు శాసన సభ్యులు .పాల్గుణ ముఖ్యతీ దిగా అజరాయి డుంబ్రిగుడ మండలం కేంద్రంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆఉదించారు. అనంతరం కార్యక్రమం తర్వాత హృహనిర్మాణా పనులకు శంకుస్థాపన చేశారు.అరకు శాసన సభ్యులు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడి ప్రతి ఒక్క కుటుంబనికీ సొంత ఇల్లు అందించడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. మొదటి విడతగా మండలం మొత్తం 505 ఇల్లు నిర్మాణం చేపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి.ఆనంద్ పోతాంగి సర్పంచ్ వెంకటరావు అరకు లోయ మార్కెటింగ్ చైర్మన్ రాజారమేష్ మండలం ఎంపీడీఓ బగ్యారావు తాసిల్దార్ త్రినాధ్ రావు వైసీపీ మండలం నాయకులు బాక.సింహాచలం మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు మోహనరావు కృష్ణారావు వర్క్ఇన్స్పెక్టర్ నగేష్ సింగ్ లబ్ధిదారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాలదారి పుట్టను కబ్జాదారుల నుంచి రక్షించాలి వలందపేట స్థానికులు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ భీమిలి జోన్ 2వ వార్డ్ వలందపేట లో పాలదారి పుట్టపై కబ్జాదారుల కన్ను పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 20గజాల విస్తీర్ణం లో ఉన్న పాలదారి పుట్టను కాపాడాలని కోరుతూ గ్రామస్థులు మంగళ వారం పూజలు చేశారు. ఈ సందర్భంగా వంక ఎర్రయ్య మాట్లాడుతూ తమ పూర్వికులు పాలదారి పుట్టకు సర్వే నెంబర్ 28/4లో స్థలం వదిలారన్నారు. దీనిని కొందరు కబ్జా చేసే ఉద్దేశం తో పూజలు చేయకుండా అడ్డు తగులుతున్నరన్నారు. దీనిపై ఇదివరలో రెండుసార్లు కల్లెక్టరకు స్పందన లో ఫిర్యాదు చేశామన్నారు. పాల దారి పుట్ట కబ్జాదారుల నుంచి రక్షించు కుంటామన్నారు.

ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు చిల్ల.సూర్య నారాయణరెడ్డి బోయి అప్పల రెడ్డి, కె.అప్పారావు, ఎరుసు. అప్పారావు, చిల్ల అప్పలరెడ్డిఎం సూర్య నారాయణ, సి.హెచ్. సూరిదాసు, కె.సాధు, రాము తదితరులు పాల్గొన్నారు.

## పేకాట క్లబ్ లకు వ్యతిరేకంగా ధర్నా



యానాం, (విజయభాను న్యూస్) : కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం నియోజక వర్గంలో కొంతమంది కోర్టులను తప్పుదోవ పట్టించి 13 కార్డుల రమ్మీ పేరుతో ఆడిస్తున్న పేకాట క్లబ్ లకు అనుమతులు రద్దు చేయాలని కోరుతూ పుదుచ్చేరి ప్రభుత్వ డీల్లీ ఆదికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అభిమానుల ధర్నా నిర్వహించారు.

స్థానిక పరిపాలనాధికారి కార్యలయం సమీపంలో దీక్షా శిబిరం ఏర్పాటు చేసి వందలాది మంది క్లబ్ లకు వ్యతిరేకంగా ఆందోళన చేశారు అనంతరం మల్లాడి కృష్ణారావు దీక్షా శిబిరం వద్దకు చేరుకుని సభను ఉద్దేశించి మాట్లాడారు నిర్వహిస్తున్న క్లబ్ లను నిలిపి వేసే విధంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రంగస్వామి నిర్ణయం తీసుకుని చర్యలు చేపట్టాలని కోరారు అదేవిధంగా మత్స్యకారు లకు చమురు సంస్థలు చెల్లించవలసిన నష్ట పరిహారం తక్షణమే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఇసుక పై ఆధారపడి జీవిస్తున్న వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పించి ఇసుక తవ్వకుని మున్సిపల్టి ద్వారా అమ్ముకునే విధంగా చర్యలు చేపట్టాలని స్థానిక క్లీనింగ్ చేపడుతున్న హెచ్ ఆర్ సంస్థ నిర్వహణ, పెడుతున్న బిల్లుపై విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని. అంబేద్కర్ విజ్ఞాన భవనంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన అవకాశాలు వచ్చే విధంగా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ తరగతులు నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఆందోళన చేపట్టారు ఈ కార్య క్రమంలో మల్లాడి శ్యామెలు, పెండెం సూర్య ప్రకాష్ ,గుత్తుల రామారావు, తోట రాజు, మల్లాడి సత్తిబాబు, ఉమాశంకర్, ముకుందం , బంగారం, డేవిడ్,చంటి ,బీరా స్వామి తదితరులు వందలాదిగా పాల్గొన్నారు



## అమ్మవారి పండుగ కార్యక్రమంలో జీసిసి చైర్ పర్సన్ శోభా స్వాతీరాణి



అనంతగిరి (విజయభాను న్యూస్) :అనంతగిరి మండలం 10-5-2022 గుమ్మకోట పంచాయతీ తన పుట్టిన ఊరు భీమవరం గ్రామం లో భక్తి శ్రద్ధలతో గ్రామ దేవత పండగ జరుపుకుంటున్న లిలిగిరిజన సహకార సంస్థ చైర్ పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి గారులిలి మరియు వారి తల్లి గారి అయ్యిన లిలిమాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి గ్రామ పెద్దలు ,భీమవరం గ్రామంలో అమ్మవారి ఒడ్డు మొక్కు తీర్చుకునేందుకు వెలుతున్న జీసిసి చైర్ పర్సన్ శోభా స్వాతి రాణి ,వాల్ల అమ్మ శోభా హైమావతి.

## యూనిసెఫ్ ప్రాజెక్టును విజయవంతం చేయాలి




ములగాడ (విజయభాను) : రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ పై యూనిసెఫ్,ఆంధ్ర యూనివర్సిటీ జాతీయ సేవా పథకం సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రాజెక్టును జాతీయ సేవా పథకం వలంటీర్లు విజయవంతం చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో ఆర్.సి.సి.ఇ. ప్రాజెక్టులో పనిచేస్తున్న పది మంది వలంటీర్లను ఆమె అభినందించి మాట్లాడుతూ- ఈ ప్రాజెక్టులో భాగంగా వివిధ కళాశాలల్లోని వాలంటీర్లు నగర మురికి వాడల్లో పాడేరు వంటి గిరిజన ప్రాంతాల్లో కోవిడ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పౌష్టికాహారం పై, వ్యాధి నిరోధక శక్తి పై, వ్యాక్సినేషన్ పై, బాల్య వివాహాలపై ప్రజలను చైతన్య పరుస్తున్నారనీ, ఇది ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు.

ఈ సందర్భంగా...


సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి మాట్లాడుతూ- విద్యార్థులు సెలవురోజుల్లో సామాజిక చైతన్య కార్యక్రమాల్లో పాల్గొనడం అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకం కార్యాలయ ఉద్యోగి కేశవ రావు పీర్ లీడర్లు తనూష, ఉమ, రోషన్ బేగం, కామేశ్వరి, వసంత, అలేఖ్య, ఆశ, సిరి, లావణ్య, త్రివేణి పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి కై ఆశా కిరణ్ కేంద్రాలు ప్రారంభం - సమీద



అనంతగిరి (విజయభాను న్యూస్) : స్థానిక 'సమిద ' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోటరీ ఇండియా లిటరసీ మిషన్ "కోల్ కత్తా వారి సహకారంతో మర్దగూడ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ శెట్టి పాల్గుణ చేతుల మీదుగా ప్రారంభించుట జరిగింది. ఈ నీటి కార్యక్రమమునకు ముఖ్య అతిదులుగా శెట్టి పాల్గుణ మరియు కిషోర్ చెరుకుమల్లి రోటరీ ఇండియా లీటరసీ మిషన్ కమిటి మెంబరు , మరియు శ్రీ దొరబాబు రోటరీ క్లబ్ ప్రసిడెంటు - విశాఖ పట్నం లు పాల్గొని ఆశాకిరణ్ కేంద్రమును ప్రారంభించారు . ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ మాట్లాడతూ విద్యా అభివృద్ధి కొరకు " సమీద " సంస్థ చేపట్టే కార్య క్రమాలు చాలా అబినందనీయమని సంస్థ కార్యక్రమాలు మారు మూల గిరిజన గ్రామాలకు కూడా విస్తరించాలని సూచించారు. కార్యక్రమములో శ్రీ కిషోర్ చెరుకుమల్లి - రోటరీ ఇండియా లిటరసీ మిషన్ ప్రతినిది మాట్లాడుతూ ' సమిద ' సంస్థ సహకారంతో విద్య అభివృద్ధి కొరకు గిరిజన గ్రామాలలో పని చేయట జరుగుచున్నదని తెలియజేసారు. కార్యక్రమంలో సమిద ' సంస్థ కార్యదర్శి డి.వీరభద్ర రావు మాట్లాడుతూ ఆర్ ఐ ఎల్ ఎమ్ - కోల్ కత్తా వారి సహకారంతో అనంతగిరి మరియు రావికమతం మండలాల్లో 1200 మంది వెనుక బడిన విద్యార్థులను గుర్తించి వారి విద్యా అభివృద్ధి కొరకు 26 ఆశాకిరణ్ కేంద్రాలు ప్రారంభించుట జరుగుచున్నదని ఈ కార్య క్రమమును లాంచనంగా ఈరోజు నుండి ప్రారంభించుట జరుగుచున్న దని తెలియజేసారు. కార్యక్రమంలో స్థానిక జడ్ పి టి సి దీసరి గంగరాజు సర్పంచ్ కె.సింహాద్రి, సోమెల రూతు , మరియు మండల విద్యా శాఖ అధికారి అయిన ఎల్. వెంకటరావు , ఎన్. మల్లేశ్వరరావు . మరియ రాంబాబు టీచర్లు మరియు సంస్థ కోఆర్డినేటరు డి.బుద్ధరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని జన్మ నక్షత్ర పూజలు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రత్నగిరి వాసుడైన శ్రీ సత్య దేవుడి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా మంగళవారం శ్రీ స్వామి,అమ్మవార్లకు జన్మ నక్షత్ర పూజలు నిర్వహించారు.ముందుగావేకువజామున రెండు గంటలకు స్వామి వారిని అర్చక స్వాములు సుప్రభాతసేవతో మేలుకొలిపి అభ్యంగ స్నానమాచరింపజేశారు. అనంతరం పంచామృతాలతో అభిషేకించి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలను ధరింపజేశారు. అనంతరం ప్రధాన ఆలయంలో మూల వరకు మహన్యాస పూర్వక అభిషేకాలు చేపట్టారు.ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లను ప్రధాన ఆలయాన్ని వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరించారు. అనంతరం 9 గంటలకు యాగశాలలో ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద పండితులు,వ్రత పురోహితులు,వైదిక కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ చామర్తి.కన్నబాబు, బులుసు.శర్మ తదితరులు ఆయుష్య హోమం మొదలు పెట్టి 11 గంటలకు పూర్ణాహుతి గావించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కస్టమర్ల నమ్మకం విశ్వసనీయతే 'సిరి వెంకటేశ్వర' పెట్టుబడి

- ఘనంగా సిరి వెంకటేశ్వర వారి 16వ వార్షికోత్సవం
- స్థాపించిన నాటి నుంచి ఇప్పటివరకు 20 వెంచర్స్ వేయడం జరిగింది
- అత్యాధునిక సదుపాయాలతో వెంచర్స్ పురోగతి.

- సిరి వెంకటేశ్వర ఎండీ కేకే రాజు



విశాఖపట్నం(విజయభాను న్యూస్): ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత 16 సంవత్సరాల నుండి రియల్ వ్యాపార రంగంలో కస్టమర్ల నమ్మకం, విశ్వసనీయతే 'సిరి వెంకటేశ్వర' పెట్టుబడిగా స్థిరాస్తి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని సిరి వెంకటేశ్వర డెవలపర్స్ యండి కేకే రాజు పేర్కొన్నారు.

నగరంలోని ప్రముఖ రియల్ వ్యాపార సంస్థ సిరి వెంకటేశ్వర డవలపర్స్ సంస్థ స్థాపించి 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కెకె రాజు అద్వర్యం లో వైజాగ్ శంకరమఠం రోడ్ లో గల సంస్థ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశాఖ దసపల్ల హొటల్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు కొత్త ప్రాజెక్ట్స్ యొక్క లే-అవుట్ మరియు అపార్ట్మెంట్స్ యొక్క బ్రోచర్స్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మా సంస్థ స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు 20 వెంచర్స్ ను వేయటం జరిగిందని ఇటు ఆనందపురం, తగరపువలస, దాకమర్రి, భీమిలి, కొత్తవలస, పరవాడ ప్రాంతాలతో పాటు సబ్బవరం, అచ్యుతాపురం లో లే అవుట్ లను కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసి వారి అభిమానాన్ని చూరగొనడం జరిగిందని, ఇంతటి విజయానికి సహకరిస్తున్న కస్టమర్ దేవుళ్ల కు, మార్కెటింగ్ మిత్రులకు, మిత్రులు, శ్రేయోభిలా షులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదలందరికి ఇల్లు... జగనన్న లక్ష్యం.. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి





పాడేరు, (విజయభాను న్యూస్) : మండలం లోని , కుజ్జెలి పంచాయితీ గొర్రెలగొందిలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు పేదలందరికీ ఇళ్లలో భాగంగా...

పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అర్హత కలిగిన 43 మందికి ఇళ్ల పట్టాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోనారి రత్న కుమారి , కుజ్జెలి సర్పంచ్ చిట్టిబాబు , మాజీ సర్పంచ్ సూరిబాబు , ఎంపిటిసి నరసింహమూర్తి , సీనియర్ నాయకులు ఎస్.వి రమణ , కన్నాపాత్రుడు , ఇతర ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం

- విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పాలిస్తున్నారని తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు.మాజీ మంత్రి నారాయణను సిఐడీ అరెస్ట్ చేసిన నేపథ్యంలో నగర టీడీపీ శ్రేణులు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసారు.పదో తరగతి పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని,ఆ వైఫల్యాన్ని కప్పి పుచ్చుకునేందుకే నారాయణను అరెస్ట్ చేసారని ధ్వజమెత్తారు.ముందస్తు నోటీసు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం అంటే ముమ్మాటికీ కక్షపూరిత చర్యేనని,తన అసమర్థ పాలన నుంచి దృష్టి మరల్చేందుకే జగన్మోహనరెడ్డి అక్రమ అరెస్ట్ లు చేయిస్తున్నారని విమర్శించారు.ప్రశ్నాపత్నాల లీకేజీ ఎక్కడా జరగలేదని విద్యాశాఖ మంత్రి బొత్స చెబుతుంటే నారాయణను ఏవిధంగా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు.ప్రశ్న పత్రం లీకేజీతో అరెస్టు చేసినట్టు ముందుగా ప్రకటించిన సిఐడి పోలీసులు గంట వ్యవధిలో కేసును మార్చేసారని దుయ్యబట్టారు. అరెస్ట్ చెయ్యడమే లక్ష్యంగా పోలీసులు ప్రవర్తించారని, రాజకీయ కుట్రలో భాగంగానే నారాయణను అరెస్ట్ చేసారని మండిపడ్డారు.అక్రమ అరెస్ట్ ల పట్ల భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పోలీసులను హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శిలు లోడగల కృష్ణ, పూచ్చా విజయ్ కుమార్, అరేటి మహేష్, పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బొట్టా పరదేశి యాదవ్, కోనేటి సురేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# సత్యదేవుడ్ని దర్శించుకున్న ప్రముఖులు

- శ్రీ స్వామివారికి కంచు గంటను బహూకరించిన మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరిరావు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి నివేదన సమయము నందు మరియు స్వామివారికి నిర్వహించు వివిధ సేవల యందు ఉపయోగించు "కంచు గంట" ను మాజీ పార్లమెంటు సభ్యులు చుండ్రు .శ్రీహరిరావు శ్రీ స్వామివారికి ఉచితముగా సమర్పించారు.ఈ "కంచు గంట"ను ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యులు పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్,మాజీ మంత్రి వర్యులు మరియు శాసనసభ సభ్యులు కురసాల.కన్నబాబు, పార్లమెంట్ సభ్యులు శ్రీమతి వంగా.గీతా.విశ్వనాథం, దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్, కార్యనిర్వ హణాధికారి వి.త్రినాధరావు ప్రారంభించారు. ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు గావించగా చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఈవో త్రినాధరావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, ప్రసాదమును అందజేశారు.


ఈ కార్యక్రమంలో పిఆర్వో కొండలరావు, సూపరిం టెండెంట్లు ఐ.వి.రామా రావు,బలువు.సత్య శ్రీనివాస్,తాడి.గుర్రాజు మరియు స్దానిక గ్రామ ఉప సర్పంచి బొబ్బిలి. వెంకన్న బాబు,ఎంపిటిసి దడాల.సతీష్,వైసీపీ నాయకులు కొండపల్లి. అప్పారావు, కొల్లు. చిన్న,గుల్లా. దాసు,స్దానిక అడిషనల్ ఎస్పై అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మలపాడు ప్రాంతంలో పర్యటించిన జనసేన నాయకులు

**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం వాలసి పంచాయతీ రాళ్ళగడ మరియు నిమ్మలపాడు ప్రాంతంలో పర్యటించిన జనసేన నాయకులు.. మైనింగ్ అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి డిమాండ్**









అనంతగిరి (విజయభాను న్యూస్) : జనసేన పర్యటనలో మైనింగ్ విషయం గ్రామ ప్రజలను ప్రశ్నించగా గ్రామస్తులు చెప్పిన జవాబు టన్నుకు 300 రూపాయలు చెల్లించాలి మాకు విద్య వైద్య సౌకర్యం కల్పించాలి. సుమారు 80 ఇల్లు కట్టించి ఇవ్వాలి మా గ్రామంలో మంచినీటి సదుపాయం కల్పించాలి పంచాయతీ మొత్తానికి (ఏపీఎండీసీ) వారు 100 ఉద్యోగాలివ్వాలి. అని గ్రామస్తులు కోరారు ఈ విషయంపై నియోజకవర్గ సమన్వయ కమిటీ నాయకులు నవీన్ కుమార్. ప్రవీణ్ లు మాట్లాడుతూలి 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న పీసా చట్టాన్ని మరియు సమత తీర్పును వ్యతిరేకంగా మైనింగ్ మాఫియా మైనింగ్ తీస్తున్నారు సమత తీర్పు ప్రకారంగా 5వ షెడ్యూల్ ప్రకారముగా (ఏపీఎండీసీ) వారు అక్కడున్న ప్రజలను మరియు మౌలిక అర్థిక విషయాలను వ్యవసాయం సేసి జీవించిన వారిని ఏ మాత్రం నష్టపరిహారం గానీ సమత జడ్జిమెంట్ తీర్పు వచ్చిన విధంగా అక్కడున్న మైనింగ్ జరగడం లేదు వీరిని న్యాయం చేయ వలసిన గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు ఎమ్మెల్యే ఎంపీలు ప్రజాప్రతినిధుల మీద ఉన్నది అధికార పార్టీలో ఉండి గొప్పలు చెప్పుకోవడం కాదు వాస్తవాలు తెలుసుకొని భారత రాజ్యాంగం పరంగా 5వ షెడ్యూల్లో ఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత వీరిపై ఉన్నది అని జనసేన పార్టీ తెలియజేస్తుంది 5వ షెడ్యూల్లో ఉన్న హక్కులను కాలరాస్తున్న (ఏపీఎండీసీ) మరియు దాని వెనక ఉన్న మైనింగ్ మాఫియా వారిపై పోరాటానికి జనసేన పార్టీ సిద్ధముగా ఉన్నది గిరిజన హక్కులను కాపాడలేని ఎమ్మెల్యే ఎంపీలు ఎస్టీ కమిషన్ చైర్మన్ గిరిజనుల పక్షాన ఉన్నారా లేదా మైనింగ్ మాఫియా వైపు ఉన్నర సమాధానం చెప్పవలసిన బాధ్యత వారిపై ఉన్నది సమాధానం చెప్పండి ఎడల గిరిజనులను గిరిజన పక్షాన పోవడానికి జనసేన పార్టీ ఎప్పుడు వెనకడుగువెయ్య దని తెలియజేస్తున్నాము ఈ మైనింగ్ మాఫియాను ముందుకు తీసుకు వచ్చి నడిపిస్తున్న వారు ఎంతటి వారైనా సరే జనసేన పార్టీ వారిని నిలదీస్తామని వాళ్లు తెలిపారు.

అలాగే జనసేన పార్టీ మండల అధ్యక్షులు. సిహెచ్ మురళి మాట్లాడుతూ.. 112.. సంపూర్ణ నిషేధం ఏది లేనిపక్షంలో 298. అధికరణం కింద 5వ షెడ్యూల్ ప్రాంతంలో పర్యావరణ పునరుద్ధరణ నిర్వాణ పరిశ్రమ ఉండే ప్రాంతంలో రోడ్డు కమ్యూనికేషన్ సదు పాయాలు. మరియు గిరిజనులకు శుభ్రమైన నీటి సరఫరా. ప్రాథమిక సెకండరీ విద్యను ఉచితంగా అందించేందుకు పాఠశాలల ఏర్పాట్లు. గిరిజనుల ఉద్యోగా వకాశాలను పంచేందుకు వృత్తి శిక్షణకు సదుపాయాలు. తమ సంస్థ/ ఫ్యాక్టరీలో గిరిజనులకు వారి అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు.. షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనులకు ఉచితమైన వైద్య సదుపాయం, చికిత్స అందించేందుకు ఆస్పత్రులు శిబిరాలు ఏర్పాటు చెయ్యా

లి. పరిశుద్ధ నిర్వహణ షెడ్యూల్ ప్రాంతంలోని నిర్దిష్ట ప్రదేశాలలో గిరిజనులకు గృహ నిర్వహణం ఆయా సమస్త/ పరిశ్రమల వార్షిక బడ్జెట్ లో పై పనులకు అయ్యే వ్యయం అంతర్భాగంగా ఉండాలి. అని అధ్యక్షులు సిహెచ్ మురళి తెలిపారులి ఈ సందర్భంగా అనంతగిరి మండలం వీర మహిళ రత్న ప్రియ.మండల నాయకులు మంగళ పంచాయతీ మాజీ సర్పంచ్ ధర్మన్న. ఎస్ తిరుపతి. సుబ్బరాజు. చంపి సోమన్న. గ్రామస్తులు పాల్గొన్నారు

# జాతీయస్థాయిలో రాణించి, ఒలింపిక్స్ సాధించాలి

- అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తరపున బాక్సింగ్ క్రీడాకారిణి కి నగదు పురస్కారం
- ప్రోత్సాహకాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు పి రామ్ మోహన్ రావు



మాధవధార(విజయభాను న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల పోర్టు స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ ఊమెన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన బాగాది అమృత వర్షిణి అనే క్రీడా కారిణి ని అంతర్జాతీయ మానవహక్కుల సంఘం ఆధ్వర్యంలో పదివేలు రూపాయలు నగదు పురస్కారం అందించారు ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ తదుపరి జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో సైతం రాణించి ఒలంపిక్ క్రీడలలో స్థానం సంపాదించాలని ఆశించారు ఈ కార్యకరమానికి వర్కింగ్ ప్రెసిడెంట్ డా. సనపల రవీంద్ర భరత్, వైస్ ప్రెసిడెంట్ ఏ ప్రకాష్ రావు, స్టేట్ సెక్రటరీ ఆశాజ్యోతి,సెక్రటరీ పప్పల శ్రీహరి, తమ్మినేని పద్మజ, కే రమేష్, టీ అశోక్, బగాధి చంటి,సుగుణ కుమార్, కందుల అమర్, శ్రీనివాస్ , గోపాలరావు మరియూ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తీశ్వరా ఆలయంలో 9 లక్షల రూపాయలు విలువ చేసే

# వెండితో రాహువు కేతువు నాగ పడగలు

### CMR సంస్థల అధినేత మావూరి వెంకట రమణ బహుకరణ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) :- వెండితో రాహువు కేతువు నాగ పడగలు CMR సంస్థల అధినేత మావూరి వెంకట రమణ బహుకరణ జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుడు కొలువై ఉన్న దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తి నందు రాహు- కేతు సర్ప దోష నివారణ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నది. అటువంటి సర్పదోష నివారణ దేవాలయమైన శ్రీ కాళహస్తి దేవాలయమునకు సుమారు 9 లక్షల రూపాయలు విలువ చేసే వెండితో తయారు చేయబడిన రాహువు నాగ పడిగను మరియు కేతువు నాగ పడిగను విశాఖపట్నమునకు చెందిన CMR సంస్థల అధినేత మావూరి వెంకట రమణ వారి పుత్రిక మావూరి మానస పేరిట శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు గారికి మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి సాగర్ బాబు కు అందజేయడం జరిగినది. తదనంతరం వారికి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆలయ సిబ్బందితో రాహు కేతు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి వేదపండితుల చేత మంత్రోచ్ఛారణలతో ఆశీర్వాదాలు అందించి కండువాలు కప్పి తీర్థ ప్రసాదాలు అందజేసి, దోష నివారణ చేసే రాహుకేతువులను అందజేసిన CMR సంస్థ వారికి వారి కుటుంబానికి ఏ దోషాలు లేకుండా వ్యాపారాభివృద్ధి జరగాలని, జ్ఞానప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వరుని యొక్క చల్లని ఆశిస్సులు ఎల్లప్పుడూ తోడుండాలని ఆ దేవదేవుని ప్రార్ధిస్తున్నాను అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు హరి, , మరియు అధికారులు పాల్గొన్నారు.

# గీతం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఆధ్వర్యలో మంగళవారం స్థానిక 95 వార్డు లోని పురిషోత్తమపురంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ పురోహిత సంఘం సహకారంతో ఏర్పాటైన ఈ దంత వైద్య శిభిరంలో దాదాపు 100 మందికి పైగా స్థానిక ప్రజలు పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ బి.సునీకుమార్, డాక్టర్ సి.సంతోషి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ దీపిక, డాక్టర్ నవ్య, డాక్టర్ ఎ.నాగేంద్ర డాక్టర్ ప్రితికా రెడ్డి, డాక్టర్ షిరీష, డాక్టర్ శరణ్య తదితరులు పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి కో ఆర్డినేటర్‌లుగా కె.ముత్యాల నాయుడు, కె.సతీష్‌కుమార్ వ్యవహరించారు. వైద్య సిబిరానికి స్థానికులు ఈ శిభిరానికి సహయ సహకారాలు అందజేశారు.



# ఆశాని తుఫాన్ ప్రభావంతో విజువల్ పోలీసింగ్ ద్వారా నగరంలో అవగాహన

- తీర ప్రాంత,లోతట్టు ప్రాంతాలు, కొండవాలు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్న నగర పోలీసింగ్
- నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలతో అప్రమత్తమైన పోలీసులు






విశాఖపట్నం సిటీ (విజయభాను న్యూస్): విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ (ఐపీఎస్) ఉత్తర్వుల మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన "అశానీ" తుఫాన్ ప్రభావం కారణంగా విశాఖ నగరంలో బలమైన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, లోతట్టు ప్రాంత ప్రజలు, కొండవాలు ప్రాంతాల వారు మరింత అప్రమత్తంగా ఉండాలని నగర పోలీసు అధికారులు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అధికారులు స్వయంగా ఆ ప్రాంతాలకు వెళ్లి పర్యవేక్షించి పలు సూచనలు చేస్తున్నారు.చేపలు పట్టే వారు సముద్రంలోకి వెళ్లకూడదని ప్రజలకి తెలియజేస్తూ, కల్వర్టు కింద, కెనాల్ కింద వర్షపు నీరు సులువుగా ప్రవహించేటట్లు గాను అందుకు సంబంధిత అధికారులతో పూడికలు చెత్తలు తీయించి, తుఫాన్ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా ప్రజలకు జాగ్రత్తలు చెబుతున్నారు. సముద్రతీర ప్రాంతంలో ప్రజల ఎవరు బీచ్ లోనికి వెళ్ళకుండా చూస్తూ, ప్రజలతో అవేర్నెస్ మీటింగులు ఏర్పాటు చేస్తూన్నారు. వారికి దిశ యాప్ గురించి తెలియజేస్తూ, ప్రజలందరూ దిశా యాప్ ను ఇన్స్టాల్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకునేటట్లు అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్య రహదారి జంక్షన్ల వద్ద విజువల్ పోలీసింగ్ విధులు నిర్వహిస్తున్నారు.




# సి ఓ సి సెంటర్ ద్వారా తుఫాను తీవ్రతను పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం,(విజయభాను న్యూస్) :- కమాండ్ కంట్రోల్ సెంటర్ (సి.ఓ.సి.) ద్వారా తుఫాన్ తీవ్రతను పరిశీలించిన జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ. మంగళవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి బంగాళాఖాతంలో ఏర్పడిన "అసని" తుఫాన్ తీవ్రతను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలను ముంపుకు గురయ్యే ప్రాంతాలను సి.ఓ.సి. సెంటర్ ద్వారా పరిశీలించి, ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగా గుర్తించి జివిఎంసి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, అధికారులందరూ ఎంతటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గెడ్డలు, కాలువలు పొంగకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఆదేశించారు. కొండవాలు ప్రాంత ప్రజలు ముంపుకు గురయ్యే ప్రాంత ప్రజలు అత్యవసర పరిస్థితిలో సెంటర్ కు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని, అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గాలులు తీవ్రంగా వస్తున్న దృష్ట్యా రాబోయే 48 గంటలలో హోర్డింగులు, చెట్లు కూలే ప్రమాదం ఉన్నందున వాటికి దూరంగా ఉండాలని, వాహనాలు జాగ్రత్తగా చెట్ల కింద ఉంచరాదని కమిషనర్ తెలియజేశారు.

# యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్, విమెన్ సేఫ్టీ, పోక్సో యాక్ట్ పై అవగాహన సదస్సులు



విశాఖసిటీ క్రైమ్ (విజయభాను న్యూస్): విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ (ఐపీఎస్) ఉత్తర్వుల మేరకు దిశా పోలీస్ స్టేషన్ ఎసిపి డాక్టర్ ప్రేమ్ కాజల్ మరియు దిశ పోలీస్ స్టేషన్ సిబ్బంది మంగళవారం ఉదయం గాయత్రీ విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కాలేజీ లో అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించి, యాంటీ - ర్యాగింగ్, యాంటీ-డ్రగ్స్ , విమెన్ సేఫ్టీ, వాటి గురించి, పోక్సో యాక్ట్ గురుంచి వివరించడమైనది మరియు దిశా పీస్ సీఐ జీ. నిర్మల కొమ్మాది గ్రామం వద్దనున్న చైతన్య ఇంజనీరింగ్ కాలేజి లో పై విషయాలపై సమగ్రంగా వివరిస్తూ ,దిశా యాప్ ప్రాముఖ్యత గురించి వివరించడం అయినది. గాజువాక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తన పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆదిత్య డిగ్రీ కాలేజీలో విద్యార్థి మరియు విద్యార్థినీలతో అవేర్నెస్ మీటింగ్ ను నిర్వహించి, వారికి ర్యాగింగ్ మరియు డ్రగ్స్ వలన కలుగు చెడు మరియు నష్టములు గురించి వివరించి వారితో దిశా ఎస్ ఓ ఎస్ యాప్ను ఇన్స్టాల్ చేయించి రిజిస్టర్ చేయించినారు.

కంచరపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణ పోలీస్ స్టేషన్లో సచివాలయం మహిళా పోలీసులతో మీటింగు ఏర్పాటు చేసి వారికి దిశ ఆ పని గురించి వివరించి, ప్రజలతో దిశ ఆప్ ను ఇన్స్టాల్ మరియు రిజిస్ట్రేషన్ చేయించి వలసిందిగా తెలియజేసినారు.

# సత్యదేవుని దివ్య కళ్యాణం చూసొద్దాం... రారండి!

## - 11-05-2022 నుండి 17-05-2022వ తేదీ వరకు





అన్నవరం(విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి కళ్యాణ వేడుకలు బుధవారం నుండి 17వ తేదీ వరకు వారం రోజుల పాటు సత్యదేవుని దివ్య కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.శ్రీ స్వామివారి నూతన కళ్యాణ వేదికపై వైశాఖ శుద్ధ ఏకాదశి గురువారం రాత్రి 9:30ని.ల నుండి 11:30 ని.ల వరకు శ్రీ సత్యదేవుని దివ్య కళ్యాణం నిర్వహించనున్నారు.అయితే గత రెండు సంవత్సరములుగా కరోనా కారణంగా శ్రీ స్వామివారి దివ్య కళ్యాణం ఏకాంతముగా నిర్వహించారు.ఈ సారి కరోనా తగ్గుముఖం పట్టడంతో కరోనా ఆంక్షలు ఎత్తి వేయడంతో భక్తుల సమక్షంలో శ్రీ స్వామివారి కళ్యాణ ఉత్సవాలు నిర్వహించేందుకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి అన్ని ఏర్పాట్లు చేసారు.

11-05-2022 వ తేదీ బుధవారం శ్రీ సత్యదేవుడు,అనంతలక్ష్మి అమ్మవార్లను పెండ్లి కుమారుడు,పెండ్లి కుమార్తెగా అలంకరిస్తారు.రాత్రి 7గంటలకు కళామందిరంలో ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు.రాత్రి 8:00 గంటలకు సీతారాములను వెండి ఆంజనేయ వాహనంపై గ్రామంలో ఊరేగించి పెళ్ళికి గ్రామస్తులను ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా ఊరేగింపు జరుగుతుంది.

12-05-202వ తేదీ గురువారం వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా రాత్రి 9:30 ని.లకు వైభవంగా శ్రీ సత్యదేవుని కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది.రాత్రి 7 గంటలకు స్వామి,అమ్మవార్లను వెండి గరుడ,వెండి గజ వాహనాలపై సీతారాముల గ్రామోత్సవం నిర్వహిస్తారు.

13-05-2022 వ తేదీ శుక్రవారం రాత్రి 7 గంటలకు శ్రీ స్వామి, అమ్మవార్లకు అరుంధతి నక్షత్రం దర్శనం చేస్తారు.రాత్రి 9 గంటలకు రావణబ్రహ్మ వాహనంపై సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ నవ దంపతులకు గ్రామోత్సవం జరుగుతుంది.

14-05-2022వ తేదీ శనివారం మధ్యాహ్నం 2:30 ని.లకు వేద పండితులతో వేద శాస్త్ర సభను నిర్వహించి పండిత సహకారం జరుగుతుంది.రాత్రి 9:30ని.లకు గ్రామోత్సవం నిర్వహిస్తారు.

15-05-2022 వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు నవ దంపతులైన శ్రీ స్వామి,అమ్మవార్ల వన విహార మహోత్సవం జరుగుతుంది. రాత్రి 8:30 నిమిషాలకు వెండి రథంపై ఊరేగింపు జరుగుతుంది.

16-05-2022వ తేదీ సోమవారం ఉదయం ఐదు గంటలకు శేష హోమములు,కొట్నాలు,గౌరీ పూజ అనంతరం ఉదయం 9 గంటలకు పంపా సరోవరం నందు చక్రస్నానం జరుగుతుంది.సాయంత్రం నాకబలి,దండియాడింపు జరగనున్నాయి.

17-05-2022వ తేదీ మంగళవారం చివరి రోజున వదంతులకు శ్రీ పుష్పయాగ మహోత్సవం నిర్వహించడంతో కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయి. పేరంటాళ్ళకు రవిక వస్త్రాలు,దంపతీ తాంబూలాలను అందిస్తారు. అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో జరిగే అతిపెద్ద వేడుకగా శ్రీ స్వామివారి వార్షిక కళ్యాణం ప్రాచుర్యం పొందింది.శ్రీ స్వామివారి కళ్యాణోత్సవాలకు ఉప ముఖ్యమంత్రి దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు.సత్యనారాయణ,రోడ్లు,భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి.రాజా,జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.అప్పలరాజు,ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ మరియు దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు తదితరులను దేవస్థానం అదికారులు ఆహ్వానించారు.శ్రీ స్వామివారి కళ్యాణోత్సవాలకు దేవస్థానం వారు విస్తృత ఏర్పాట్లు చేసారు.శ్రీ స్వామి,అమ్మ వార్ల ఊరేగింపును తిలకించుటకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కావున భారీ బంధోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.శ్రీ స్వామివారి కళ్యాణం ను ప్రత్యక్షముగా తిలకించలేని వారి కోసం దేవస్థానంలో పలుచోట్ల స్క్రీన్స్ ఏర్పాటు చేస్తున్నారు.అలాగే ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు.

# చంద్రబాబు, నారాయణ సహా పలువురిపై ఏపీ సీఐడీ కేసులు

అమరావతి : రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు డిజైన్‌లో అక్రమాలపై మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) చేసిన ఫిర్యాదుపై ఏపీ సీఐడీ పోలీసులు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఇన్నర్ రింగ్‌రోడ్డులో అవకతవకలు జరిగాయంటూ గత నెల 27న ఆర్కే ఫిర్యాదు చేశారు. ఈనెల 6న విచారణ చేపట్టిన పోలీసులు.. అవకత వకలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. మాజీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేశ్, లింగమనేని వెంకట సూర్యరాజశేఖర్, ఎల్ఈపీఎల్ ప్రాజెక్ట్స్, రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అంజనీకుమార్‌పై సీఐడీ కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. వారిపై ఐపీసీ సెక్షన్ 120బి, 420, 34, 35, 36, 37, 166, 167, 217 సెక్షన్లతో పాటు అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13(2) రెడ్ విత్ 13 (1)(బి) కింద కేసు నమోదు చేశారు.

# గడప గడపకు విజయవంతం చేయాలి

## - మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పిలుపు



శ్రీకాకుళం ( విజయభాను న్యూస్) : జిల్లా వ్యాప్తంగా బుధవారం నుంచి మొదలు కానున్న గడపకు గడపకు వైయస్సార్సిపి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు శత శాతం విజయవంతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవేవి మంజూరు చేశామనే వివరాలను తెలియజేయాలని చెప్పారు. 2024 ఎన్నికల్లో వైసీపీ మరోసారి ఘన విజయం సాధించడం తథ్యమని అందుకు గాను తగిన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు, ఇకపై ప్రజలకు అందిన, అందబోయే సంక్షేమ పథకాలపై వారి స్పందన ను తెలుసుకోవడం, సుపరిపాలన అందించే సీఎం జగన్ ను మరోసారి గెలిపించుకునేలా క్రియాశీలకంగా గడప గడపకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. సంక్షేమ పథకాలు అందుకున్న ఏ ఒక్కరినీ విస్మరించకుండా కలిసి వారి అంతరంగంతో మమేకం కావాలని అన్నారు. కార్యకర్తల కర్తవ్య దీక్షకు ఇది ఒక నిదర్శనంగా నిలిచిపోవాలని కృష్ణ దాస్ పేర్కొన్నారు.

# తుఫాను దృష్ట్యా లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన నగర మేయర్



విశాఖపట్నం, ( విజయభాను న్యూస్) : "అసని తుఫాను దృష్ట్యా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ గొలగాని వారి వెంకట కుమారి తెలిపారు. మంగళవారం ఆమె బంగాళాఖాతంలో ఏర్పడిన "అసని" తుఫాను వలన నగరంలో గాలులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నందున లోతట్టు ప్రాంతమైన జ్ఞానాపురం పరిసర ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, తహసీల్దార్ రామారావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ నగరంలో తీవ్రంగా గాలులు, భారీ వర్షం పడుతున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గెడ్డలు, కాలువలు పొంగే ప్రమాదం ఉన్నందున, లోతట్టు ప్రాంతం ముంపునకు గురయ్యే అవకాశాలు ఉన్నందున ఆ ప్రాంతపు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే, టోల్ ఫ్రీ నెంబర్ 1800 - 4250 - 0009, 0891-2869106 లకు ఫోన్ చేయాలని, గాలుల తీవ్రత దృష్ట్యా హోర్డింగులు, చెట్లు విరిగి పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని నగర ప్రజలకు సూచించారు. జివిఎంసి యంత్రాంగం ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజల కొరకు ముందస్తుగా షెల్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, జ్ఞానాపురం, సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో ఈ ప్రాంత ప్రజల కొరకు షెల్టర్ ఏర్పాటు చేశామని తెలిపారు. షెల్టర్లకు వచ్చే ప్రజల కొరకు మౌలిక వసతులు కల్పించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం ఎర్రగెడ్డ కాలువలోని పేరుకుపోయిన వ్యర్థాలను జెసిబి సహాయంతో తొలగించే ప్రక్రియను పరిశీలించి, గెడ్డలోని మురుగు నీరు సాఫీగా పోయే విధంగా ఎక్కడా అడ్డంకులు లేకుండా చూడాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు.

# శ్రీ ఒడ్డు పాలమ్మ ఆశీస్సులతో అందరూ బాగుండాలి

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి



సీతమ్మధార (విజయభాను న్యూస్): నక్కవానిపాలెం, క్రాంతినగర్ , గాంధీనగర్ 24 వ వార్డ్ శ్రీశ్రీశ్రీ ఒడ్డు పోలమ్మ అమ్మవారి నవ దినోత్సవములు పండగ మహోత్సవంనకు ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకట రెడ్డి పాల్గొనడం జరిగినది.

అనంతరం అమ్మవారిని దర్శించుకొని, పూజా కార్యక్రమంలో పాల్గొని, ప్రసాదం స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లవేళలా కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని కాయల వెంకట రెడ్డి తెలియజేసినారు. ఈ పండుగ మహోత్సవంనకు కాంగ్రేస్ వార్డ్ ప్రసిడెంటు డి వి ఎస్ ప్రసాద్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్ రెడ్డి , టీడీపీ సీనియర్ నాయకులు బర్ల బాలకృష్ణ , వైసీపీ సీనియర్ నాయకులు గుడ్ల అశోక్ రెడ్డి , క్రాంతి నగర్ గ్రామ ప్రెసిడెంట్ పక్కుర్తి రవన, శ్యామ్ కుమార్ రెడ్డి , రాజా రెడ్డి,గిన్ని చంద్రశేఖర్ రెడ్డి , వైసీపీ యూత్ నక్క రమేష్ , బోర అశోక్ , మజ్జి శ్రీనివాస్ రెడ్డి , బోర శ్రీను, రామలయ యూత్ పినింట్ల రమేష్ , చుక్క శ్రీనివాస్ రెడ్డి , చుక్క అశోక్ , బుజ్జి బాబులు, ఎరిసి శ్రీనివాస్ రెడ్డి , దుంగి కిశోర్ రెడ్డి , లాయర్ రాజరావు, మధు, మరియు గ్రామ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొనడం జరిగినది.

# పట్టాల పంపిణీకి చర్యలు వేగవంతం చెయ్యాలి

## -జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లికార్జున




విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఈ నెల 15వ తేదీ లోపు జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ పూర్తి చేయాలని మండల స్థాయి అధికారులను జిల్లా కలక్టరు ఆదేశించారు. మంగళవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, మున్సిపల్ కమీషనర్ లక్ష్మిషా లతో కలిసి తహసీల్దార్లు, మున్సిపల్ జోనల్ కమిషనర్ లతో విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మట్లాడుతూ లబ్ధిదారులకు పంపిణీ చేయావలసిన ఇళ్ల పట్టాలను తయారు చేసి 11వ తేదీ సాయంత్రం లోగా సంబంధిత తాహసీల్దారులకు సంతకాల నిమిత్తం పంపించాలని మున్సిపల్ జోనల్ కమీషనర్ లను ఆదేశించారు. మండల రెవెన్యు అధకారులు ఇళ్ల పట్టాలపై సంతకాల చేసిన అనంతరం స్కానింగ్ చేసి లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కై చర్యలు చేపట్టాలన్నారు. తహసీల్దారులు ఆసనీ తుఫాను విధులకు ఆటంకం కలగకుండా పట్టాల పంపిణీ చర్యలు వేగవంతం చెయ్యాలన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధ్, మున్సిపల్ కమీషనర్ లక్ష్మీషా , డి ఆర్ ఓ శ్రీనివాసమూర్తి, ఆర్ డి ఓ హుస్సేన్ సాహెబ్, మండల స్థాయి అదికారులు , ఇతర సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# ఆసని తుఫాన్ ను ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం

## -జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం,(విజయభాను న్యూస్): ఆసని తుఫాన్ ఉధృతి దృష్ట్యా రాబోయే రెండు రోజుల్లో ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. మంగళవారం సాయంత్రం కోస్టల్ బ్యాటరీ ఏరియా లో గల లోతట్టు ప్రాంతాలను మరియు బీచ్ రోడ్డు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి.వి.ఎం.సి, అగ్నిమాపక, పంచాయితీరాజ్, రెవెన్యూ, పోలీసు, రోడ్లు భవనాలు, ఇరిగేషన్ మరియు అటవీశాఖల సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, నేవీ బృందాలు, కోస్ట్ గార్డ్ టీంలు సిద్ధంగా ఉంచామన్నారు. కలక్టరేట్ నందు టోల్ ఫ్రీ నెం . 1800-425- 00002, 0891-2590100, 0891-2590102, మరియు 0891-2560820 నెంబర్లతో కూడిన కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర ప్రజలు ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా పై నెంబర్లకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేసారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com